TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 61 | బుధవారం 16-10-2024 | పేజీలు : 5 | వెల :4/-

## బీసీలకు కవచం 'రక్షణ చట్టం'..

### - ఏపీ మంత్రులు

- బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై సమావేశమైన మంత్రులు
- సమావేశంలో పాల్గొన్న 8 మంది బీసీ మంత్రులు, హెూం మంత్రి వంగలపూడి అనిత
- బీసీల గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం



ఆంధ్ర ప్రదేశ్ లో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు ఆ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంలాంటిదని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న అన్ని అంశాలనూ సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వారు స్పష్టం చేశారు.
అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్‌లో నిర్వహించిన బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలో బీసీ సామాజికవర్గానికి చెందిన 8 మంది మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హెూంమంత్రి

మిగతా 2లో

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్..

■ భారీగా పెరగనున్న ధరలు

- మద్యం ధరలను పెంచాలని కోరుతున్న బ్రూవరీలు
- మద్యం ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం
- మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెరిగే అవకాశం





**హైదరాబాద్ :** మద్యం ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైనట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. మద్యం ధరలు పెంచాలని బ్రూవరీలు... ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ప్రభుత్వం కూడా అందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. అదే జరిగితే ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా ప్రభుత్వం ధరలను ప్రతి రెండేళ్లకోసారి పెంచుతుంది. వివిధ రకాల మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెంచాలని బ్రూవరీలు ప్రభుత్వాన్ని కోరాయి. తెలంగాణలోని 6 బ్రూవరీల్లో ప్రతి సంవత్సరం 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి అవుతోంది.ప్రతి సంవత్సరం దసరా పండుగ సమయంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. ఈసారి పది రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకు పైగా మద్యాన్ని తెలంగాణ మందుబాబులు తాగేశారు. మద్యం అమ్మకాల్లో ఈసారి కూడా హైదరాబాద్ ముందు నిలిచింది. సెప్టెంబర్ 30 వరకు రూ.2,838 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ.1,100 కోట్ల విలువైన 10 లక్షల 44 వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగాయని ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజుల వ్యవధిలో 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయినట్లుగా తెలుస్తోంది.

తెలంగాణ సర్కార్ మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి. తెలంగాణ లో మద్యం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ ఏడాది కూడా మద్యం ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. అందులో భాగంగానే మద్యం ధరల పెంపునకు సిద్ధమైనట్లు సమాచారం. సాధారణంగా బీర్ల ఉత్పత్తి కేంద్రాలకు చెల్లించే ధరలను ప్రభుత్వం ప్రతి రెండేళ్లకొకసారి పెంచుతుంది. అలాగే ఈసారి వివిధ రకాల

మిగతా 2లో

- జివో నెంబర్ 29ని రద్దు చేయాలని వినతి
- మళ్లీ ప్రిలిమ్స్ నుంచి పరీక్షల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్
- పాత జీవో ప్రకారమే ఎగ్జామ్ జరపాలని అభ్యర్థన
- గత ప్రభుత్వంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారంటూ
- కెటిఆర్ ను నిలదీసిన మహేష్ కుమార్ గౌడ్

## పిసిసి చీఫ్‌తో గ్రూప్ 1 అభ్యర్థుల భేటి



హైదరాబాద్: గాంధీ భవన్ లో గ్రూప్-1 అభ్యర్థులతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ భేటీ అయ్యారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల డిమాండ్లను తెలుసుకున్నారు. జీవో 29 రద్దు చేసి పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు కోరారు. పాత జీవో 55 ప్రకారం పరీక్షల నిర్వహణ జరగాలన్నారు. పాత నోటిఫికేషన్ లో ఇచ్చిన 503 పోస్ట్ లలో కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వవద్దన్నారు.పెంచిన 60 పోస్ట్ ల్లో మాత్రమే కొత్తగా అప్లై చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. (ప్రభుత్వం కొత్తగా 503 పోస్ట్ ల్లో60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది).
జీవో 29 , రిజర్వేషన్ల అంశాల్లో కోర్టు కేసులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించి పరీక్షలు పెట్టాలనిమహేష్ ను కోరారు.పాత నోటిఫికేషన్ ప్రకారమే రిజర్వేషన్లు, ఓపెన్ క్యాటగిరి ప్రకారం పరీక్షలు ఉండాలని అన్నారు. గ్రూప్స్ 1 అభ్యర్థుల అభ్యర్థన మేరకు ప్రభుత్వానికి సమాచారం అందిస్తామని మహేష్ గౌడ్ తెలిపారు.
సాయంత్రం వరకు దీనిపై తగిన సమాచారం ఇస్తామని క్లారిటీ ఇచ్చారు.
మరోవైపు కేటీఆర్ పై పీసీసీ చీఫ్ ఫైర్ అయ్యారు. మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా..?
అంటూ కేటీఆర్ కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కేటీఆర్ ను విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో నే.. డీఎస్సీ.. వైద్యారోగ్యశాఖ లో ఉద్యోగాలు. గ్రూప్స్.. పోలీసు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మీరు ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేశారని మండిపడ్డారు.

## నిజ్జర్ హత్య కేసులో కీలక పరిణామం..

# నిజాన్ని అంగీకరించిన కెనడా ప్రధాని ట్రూడో

- నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయంపై బలమైన ఆధారాలు లేవన్న జస్టిన్ ట్రూడో
- ఇంటెలిజెన్స్ ఆధారంగానే తాను గతంలో వ్యాఖ్యలు చేశానని వెల్లడి
- ఇరు దేశాల మధ్య దౌత్య ఉద్రిక్తతల వేళ కీలక వ్యాఖ్యలు

**కెనడా :** గతేడాది జరిగిన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ ఇన్నాళ్లు ఆరోపణలు గుప్పించిన కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో మాట మార్చారు. ఈ ఆరోపణలకు బలం చేకూర్చే గట్టి ఆధారాలు ఏవీ లేవని ఆయన అంగీకరించారు. భారత ప్రమేయంపై నిర్ణయాత్మక సాక్ష్యాలు పెద్దగా లేవన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే తాను ఈ ఆరోపణలు చేశానని ఆయన ఒప్పుకున్నారు. కెనడా ఫెడరల్ ఎన్నికల ప్రక్రియలు, ప్రజాస్వామ్య సంస్థలలో



మిగతా 2లో

### బిహార్‌లో 27 మందిని బలిగొన్న

## కల్తీ మద్యం

- కల్తీ మద్యం తాగి రాష్ట్రంలోని సారణ్, సివాన్ జిల్లాలకు చెందిన పలువురికి అస్వస్థత
- బుధవారం ఆరుగురి మృతి
- గురువారం నాటికి 27కి చేరిన మృతుల సంఖ్య
- దర్యాప్తు వేగవంతం.. ముగ్గురి అరెస్టు



2

## హర్యానా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం...

- హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు
- రాష్ట్ర సీఎంగా వరుసగా రెండోసారి నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం
- ఆయనతో ప్రమాణం చేయించిన రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ
- ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని మోదీ, అమిత్ షా, పలు రాష్ట్రాల సీఎంలు
- హర్యానాలో వరుసగా మూడోసారి కొలువుతీరిన బీజేపీ ప్రభుత్వం

2లో



## కేటీఆర్‌తో గ్రూప్ 1 అభ్యర్థుల భేటి..



2

## చెన్నైలో భారీ వర్షాలు..

2లో



# మందుబాబులకు బ్యాడ్ న్యూస్..

మద్యంపై రూ. 20 నుంచి రూ. 150 పెంచాలని ప్రభుత్వాన్ని బ్రూవరీలు కోరాయి.ఏటా బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ఈసారి కూడా మందుబాబులు అదే ఒరవడిని కొనసాగిస్తూ భారీ రికార్డు నెలకొల్పారు. కేవలం 10 రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకుపైగా మందును తాగేశారు. పది రోజుల్లో వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్‌లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది.

రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం ఎక్కువ మొత్తంలో అమ్ముడవుతుంది. ఈ సారి అదే అంచనాతో ముందుగానే ఎక్సైజ్ శాఖ అధికంగా మద్యం నిల్వలను సిద్ధం చేసుకుంది.

ఆర్డర్లు కూడా ఊహించిన దాని కన్నా అధికంగా ఉండటంతో రాష్ట్ర సర్కార్ ఖజానాకు కాసుల వర్షం కురిసింది. బార్లు సైతం తగినంత స్టాక్‌ను అందుబాటులో ఉంచాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

**స్వల్పంగా తగ్గిన ఆదాయం..**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూర్చాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 10వ తేదీతో పోలిస్తే ఈ ఏడాది ఇదే సమయంలో పది రోజులకుగానూ అమ్మకాలు కాస్త తగ్గాయి. గ్రేటర్ హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, శంషాబాద్, సరూర్‌నగర్, వికారాబాద్ జిల్లాల పరిధిలో 674 మద్యం దుకాణాలు ఉండగా, 2023లో మద్యం అమ్మకాల ద్వారా రూ.317 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రూ.312 కోట్లే ఖజానాకు వచ్చింది. గతంతో పోల్చితే ఎక్సైజ్ ఆదాయం రూ.5 కోట్ల 18 లక్షలు తగ్గడం గమనార్హం.

బడ్జెట్ ప్రవేశ పెట్టగా వ్యవసాయానికి ఎక్కువ ప్రియారిటీ ఇచ్చారు. అయితే బడ్జెట్ సమావేశాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్టు తెలుస్తుంది.. పండుగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఖచ్చితంగా మద్యం ఉండాల్సిందే . ఎన్నికల సమయాల్లో మందు ఏరులై పారుతుంది. మద్యంతో ఎంజాయ్ చేస్తున్న మందుబాబులకు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పెద్ద షాకే ఇవ్వబోతుంది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## నిజ్జర్ హత్య కేసులో కీలక పరిణామం.. నిజాన్ని అంగీకరించిన కెనడా ప్రధాని ట్రూడో

విదేశీ జోక్యంపై బహిరంగ విచారణలో ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారు. "కెనడా ఇంటెలిజెన్స్‌తో పాటు 'ఫైవ్ ఐస్' మిత్రదేశాల ఇంటెలిజెన్స్ కూడా నిజ్జర్ హత్యలో భారత్ ప్రమేయం ఉందని చాలా స్పష్టంగా, నమ్మదగిన విధంగా చెప్పాయి. కెనడా గడ్డపై కెనడియన్ పౌరుడి హత్యలో భారత ప్రమేయం ఉందని చెబుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా కెనడా, అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు ఉమ్మడిగా 'ఫైవ్ ఐస్ నెట్‌వర్క్' నిఘా ఏర్పాటు చేసుకున్నాయి. సిగ్నల్స్ ఇంటెలిజెన్స్‌పై ఇది దృష్టి పెడుతుంది. ఫైవ్ ఐస్ అందించిన సమాచారం ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాల్సినంత ఆందోళనకరంగా ఉందని ట్రూడో చెబుతున్నారు.

ఇదిలావుంచితే 2023లో జరిగిన నిజ్జర్ హత్య వ్యవహారం భారత్–కెనడాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వ ఏజెంట్లే నిజ్జర్‌ను హత్య చేశారని కెనడా నిరాధారమైన ఆరోపణలు చేసింది. నిజ్జర్ హత్య కేసు విచారణ జరుగుతున్న వేళ జస్టిన్ ట్రూడో చేసిన ఈ వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యకరంగా మారింది.

## బిహార్‌లో 27 మందిని బలిగొన్న కల్తీ మద్యం

**బిహార్ :** బిహార్‌లో కల్తీ మద్యం 27 మందిని బలిగొంది. మంగళవారం రాత్రి రాష్ట్రంలోని సారణ్, సివాన్ జిల్లాలకు చెందిన పలువురు కల్తీ మద్యం తాగి అస్వస్థతకు గురయ్యారు. దాంతో బాధితులు ఆయా జిల్లాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరారు. బుధవారం ఆరుగురు చనిపోయారు.

అయితే, గురువారం ఆ సంఖ్య 27కి చేరినట్లు ఎస్పీ శివన్ అమితేశ్ కుమార్ తెలిపారు. ఇంకా పలువురు బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇక ఈ ఘటనతో సంబంధం ఉన్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తు కోసం ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చాప్రా సూపరింటెండెంట్ ఆశిష్ కుమార్ తెలిపారు.

ముగ్గురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇదిలాఉంటే.. బిహార్‌లో మద్యపాన నిషేధ చట్టం అమల్లో ఉన్న విషయం తెలిసిందే. అయినా రాష్ట్రంలో కల్తీ మద్యం ఎలా అందుబాటులోకి వచ్చిందంటూ నీతీశ్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష ఆర్జేడీ నిలదీసింది. కల్తీ మద్యం వల్ల 27 మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆర్జేడీ నేత మృత్యుంజయ్ తివారీ అన్నారు.

## కేటీఆర్‌తో గ్రూప్ 1 అభ్యర్థుల భేటి..

- పరీక్షలు వాయిదాకు విన్నపం
- పిలిమ్స్ ప్రశ్నాపత్రమే తప్పుల తడక
- దీనికి తోడు రిజర్వేషన్ లలో కోత
- తమ సమస్యల గోడును వినిపించిన అభ్యర్థులు
- సానుకూలంగా స్పందించిన కెటిఆర్
- దీనిపై న్యాయ సలహా తీసుకుంటానని హామీ
- ఆందోళన చెందవద్దని భరోసా

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో గ్రూప్ -1 అభ్యర్థులు సమావేశమయ్యారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసేలా సర్కార్‌పై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు అభ్యర్థులు విన్నవించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల సమస్యలను కేటీఆర్ విన్నారు. అయితే గ్రూప్-1 మెయిన్స్‌ను రీ షెడ్యూల్ చేయాలని గత కొద్ది రోజుల నుంచి అభ్యర్థులు డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే.

కానీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదు. ఈ నెల 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది.

ఇది ఇలా ఉంటే ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గత రాత్రి వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలువు అభ్యర్థులు మాట్లాడుతూ జీవో 29, జీవో 55పై ఎటూ తేల్చకుండా, తప్పుడు ప్రశ్నల అంశాన్ని పరిష్కరించకుండా ఆగమేఘాల మీద గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు గ్రూప్-1 పరీక్ష ప్రిలిమ్స్‌లో అన్ని ప్రశ్నలూ తప్పులతడకలేని, 150 ప్రశ్నలకు 20 ప్రశ్నలు తప్పుగా వచ్చాయని గుర్తుచేశారు.

ఈ కేసులన్నీ పరిష్కరించిన తర్వాతే మెయిన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని కెటిఆర్ కు కూడా అభ్యర్థులు వివరించారు. దీనిపై కెటిఆర్ సానుకూలంగా స్పందిస్తూ, దీనిపై న్యాయ సలహా తీసుకుంటామని హామీ ఇచ్చారు.. అభ్యర్దులకు అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు కెటిఆర్

## బీసీలకు కవచం 'రక్షణ చట్టం'.. ఏపీ మంత్రులు

వంగలపూడి అనిత పాల్గొన్నారు. తొలుత బీసీ రక్షణ చట్టం ఆవశ్యకతను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరవైందని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు బలైపోతున్న బీసీల దుస్థితిని మీ కోసం బస్సు యాత్రలో సీఎం చంద్రబాబునాయుడు, యువ గళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ స్వయంగా పరిశీలించారన్నారు. బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి.. బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు.

ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. ఆదరణ వంటి పథకాల అమలుకు నిర్ణయం తీసుకున్నారని మంత్రి సవిత తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించినప్పుడు చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి అభిప్రాయపడ్డారు.

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టం రూప కల్పనలో న్యాయ నిపుణులు, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, చట్టాన్ని పకడ్బందీగా రూపొందించాలన్నారు. ఇందుకోసం ఇతర చట్టాలను అధ్యయనం చేయాలన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జగన్ హయాంలో బీసీలపై జరిగిన దాడులను చూసి వెనుకబడిన తరగతుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్ణయం తీసుకున్నారన్నారు. చట్టం రూపకల్పనలో సెక్షన్లు, ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి రూపొందించాలన్నారు.

రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో బీసీల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, చట్టం రూపకల్పనలో వినియోగించాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ చట్టం బీసీలకు రక్షణ కవచంలా ఉండాలన్నారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో మరిన్ని పర్యాయాలు సమావేశాలు నిర్వహించాలన్నారు.

## హర్యానా సీఎంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం...

**హర్యానా :** ఇటీవల జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అందరి అంచనాలు తలకిందులు చేస్తూ బీజేపీ మరోసారి విజయకేతనం ఎగరేసిన విషయం తెలిసిందే. దీంతో తాజాగా వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం కొలువుతీరింది. రాష్ట్ర సీఎంగా వరుసగా రెండోసారి నాయబ్ సింగ్ సైనీ గురువారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. పంచకులలో రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఏపీ సీఎం చంద్రబాబు, ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ హాజరయ్యారు.

కాగా, ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 90 స్థానాలకు గాను 48 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో బుధవారం జరిగిన శాసనసభా పక్ష భేటీలో మరోసారి సభ్యులంతా నాయబ్ సింగ్ సైనీ వైపే మొగ్గు చూపారు.

మాజీ సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్, బీజేపీ సీనియర్ నేత అనిల్ విజ్... నాయబ్ సింగ్ పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దాంతో ఈరోజు సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

## చెన్నైలో భారీ వర్షాలు...

- విలాసవంతమైన హొటళ్లకు మకాం మారుస్తున్న ధనవంతులు - చెన్నైలో కుండపోత వర్షాలు
- ముందు జాగ్రత్తగా హొటళ్లకు క్యూకడుతున్న ధనవంతులు, ఐటీ నిపుణులు
- గతేడాది చివరలో భారీ వర్షాలు ముంచెత్తడంతో భీకర దృశ్యాలు - ఈ నేపథ్యంలో చెన్నైవాసుల జాగ్రత్తలు

**తమిళనాడు :** రాజధాని నగరం చెన్నైలో కుండపోత వర్షాలు కురుస్తుండడంతో అక్కడి ప్రజల్లో భయం నెలకొంది. గతం తాలూకు ఘటనల నేపథ్యంలో ప్రత్యేకించి ధనవంతులు, ఐటీ నిపుణులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు ముందు జాగ్రత్తగా విలాసవంతమైన హొటళ్లకు మకాం మారుస్తున్నట్లు తెలుస్తోంది. పెద్దపెద్ద హొటళ్లలో గదులు బుక్ చేసుకుని ఫ్యామిలీలతో కలిసి దిగిపోతున్నారట. గతేడాది చివరలో ఒక్కసారిగా భారీ వర్షాలు ముంచెత్తడంతో వరద నీటిలో వాహనాలు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. అలాగే ఇళ్లు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి అలా జరగకుండా ముందు జాగ్రత్తగా ధనవంతులు విలాసవంతమైన హొటళ్లలో దిగుతున్నట్లు సమాచారం. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక వసతి, విద్యుత్, తాగునీరు, వైఫై తదితర సౌకర్యాలు ఉండేలా చూడాలనే షరతులతో గదుల్లో దిగుతున్నట్లు తెలుస్తోంది. బుధవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలర్ట్ ఇచ్చినా సాయంత్రం వరకు తేలికపాటి వర్షమే పడడంతో నగర ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇక ఈరోజు చెన్నైకి భారీ నుంచి అతిభారీ వర్షసూచన చేసింది వాతావరణ శాఖ. అటు బెంగళూరులోనూ కుంభవృష్టి కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. మైసూరు, మంగళూరు, కోలారు, చిత్రదుర్గ, చిక్కబళ్లాపురం, రామనగర, ఉడుపి తదితర జిల్లాల్లోనూ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి తీరం దాటింది. ఇది నెల్లూరు–పుదుచ్చేరి మధ్య ఈ రోజు తెల్లవారుజామున తీరం దాటింది. దీని ప్రభావంతో ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు 40 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి.

కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. చెన్నైలో ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా కుండపోత వర్షం కురుస్తోంది. నగరం జలసంద్రంగా మారింది. వీధులన్నీ నదుల్లా, వాడలన్నీ చెరువుల్లా తయారయ్యాయి. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాలు మూతపడ్డాయి. భారీ వర్షాలకు సబ్‌వేలలో వర్షపు నీరు చేరింది. పల్లపు ప్రాంతాలన్నీ దీవుల్లా మారాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా ఇబ్బంది పడుతున్నారు. రజనీకాంత్‌కు చెందిన పోయెస్ గార్డెన్ నివాసం కూడా వరద నీటిలో చిక్కుకుంది. లోతట్టు ప్రాంతంలో ఇల్లు ఉండడంతో ప్రాంగణమంతా వరద నీటితో నిండిపోయింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి..

## ఇది సంప్రదాయ నాన్‌స్టిక్!

నాన్‌స్టిక్ పాత్రల వాడకం ఆరోగ్యానికి ప్రమాదకరం అని ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్)లాంటి సంస్థలతో పాటు ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగని అడుగంటని వంట ఇంట లేదనుకోనక్కర్లేదు. దీనికి గుజరాత్‌లోని ఓ ఆదివాసీ తెగ వాళ్లు సంప్రదాయ పరిష్కారాన్ని చూపుతున్నారు. ఆ సంగతేంటో చూద్దాం!

గత కొన్నేండ్లుగా చాలా ఇండ్లలోని వంటపాత్రల్లో తప్పకుండా ఉంటున్న వస్తువు నాన్‌స్టిక్ ప్యాన్. వంట చేసినప్పుడు అడుగు అంటకుండా ఉండే ఈ పాత్రలు ఆడవాళ్లను అమితంగా ఆకట్టుకున్నాయి. సులభంగా దోశలు వేయడానికి, పాత్రకు అంటకుండా కూరలు చేయడానికి వాళ్లకిది ఫేవరెట్ అయిపోయింది. అంతేకాదు, కడగడం కూడా చిటికెలో అయిపోతుంది కాబట్టి మరింత నచ్చింది. ఇంకేం, నాన్‌స్టిక్ ప్యాన్లు ఎంచక్కా వంటింట్లో తిష్ఠ వేశాయి. అయితే, ఇన్నాళ్ల నుంచి మనం వాడుతున్న ఈ పాత్రలు విషపూరిత వాయువుల్ని విడుదల చేస్తాయని ఇటీవలి పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నాన్‌స్టిక్‌ను దూరం పెట్టమని సలహా ఇస్తున్నాయి.

పెనం లేదా మూకుడు లోపల టెఫ్లాన్ అనే ప్లాస్టిక్ తరహా రసాయన పదార్థాన్ని పూసి దీన్ని తయారుచేస్తారు. కార్బన్ ఫ్లోరిన్‌ల సమ్మేళనమైన ఇది 300 డిగ్రీల ఉష్ణోగ్రత కన్నా వేడి అయితే, ఇందులోంచి వచ్చే పొగ విషపూరితం అవుతుంది. దీన్ని పీల్చడం వల్ల టెఫ్లాన్ ఫ్లూ అని పిలిచే ఒక రకం జ్వరం వస్తుందట. చలి, గొంతునొప్పి, నీరసంలాంటివి దీని లక్షణాలు. అంతేకాదు, ఇందులోని రసాయనాలు ఆహారంలోనూ కలుస్తున్నాయట. ఇవి థైరాయిడ్ సమస్యతోపాటు శ్వాస సంబంధిత ఇబ్బందులు, కొన్ని రకాల క్యాన్సర్లకు కారణం అవుతున్నాయట. మరి నాన్‌స్టిక్ వంటకు సరైన సాటి ఇంకేదీ లేదా అన్న ప్రశ్నకు తప్పకుండా ఉంది అన్నదే సమాధానం అవుతుంది. అది కూడా ప్రకృతి వనరుల నుంచి తయారుచేసింది కావడం మరింత విశేషం.



**మట్టితో...** గుజరాత్‌లోని ధనక్ తెగకు చెందిన ఆదివాసీలు తమ వంటల కోసం మట్టిపాత్రలు తయారు చేసుకుంటారు. చేతితో చేసిన వీటిని ఎండలో ఆరబెట్టాక దానిపైన జాజు (ఎర్రమట్టి)తో పూత పూస్తారు. దాని పైన లక్క కోట్ వేస్తారు. ఈ పాత్రలు పొయ్యి మీద పెద్ద మంట పెట్టినా నెర్రెలివ్వవు. లోపలి లక్క కోట్ ఆహారంలో కలవడంలాంటి ఇబ్బంది ఉండదు. అంతేకాదు, ఈ కోట్ వల్ల పాత్ర నూనె పీల్చుకోవడంలాంటి సమస్య ఉండదు. కాబట్టి తక్కువ నూనెతోనే వంట పూర్తి చేసేయొచ్చు. పాత్ర మట్టిది కాబట్టి వంటకం చాలాసేపు వేడిగా ఉంటుంది. ఇక, ప్రస్తుతం కొందరు ఔత్సాహికులు ఈ పాత రకం పాత్రలకు కొత్త లుక్ ఇస్తున్నారు. బూర్లె మూకుడుతోపాటు మూత పెట్టే గిన్నెలు, పెనం లాంటివీ చేస్తున్నారు. కూరల్లాంటివి వండేందుకు, ఉడకబెట్టడానికి, వేడి చేసుకోవడానికి, ఫ్రైలు చేసుకోవడానికి కూడా ఇవి పనికొస్తాయి. వీటిని తయారుచేసే ప్రత్యేక నైపుణ్యం ఉన్న ఈ తెగవారు మధ్య గుజరాత్‌లోని చోటా ఉదయ్‌పూర్, అలీరాజ్‌పూర్ జిల్లాల్లో ఎక్కువగా ఉంటారు. వీటికి జీఐ ట్యాగ్ కోసమూ ప్రయత్నిస్తున్నారట. ఏదేమైనా ఈ పాత్రలు కొత్త తరం అవసరాలకు సరిపడా రూపుదిద్దుకొని అందుబాటులోకి వస్తే మాత్రం%ౌ% నాన్‌స్టిక్‌కు త్వరలోనే బై చెప్పేయొచ్చు!

## గంగా నదిపై అతిపెద్ద రైలు రోడ్డు వంతెన.. రూ.2,642 కోట్ల వ్యయంతో..



ప్రపంచంలోనే అతి పురాతన నగరం వారణాసిలో అతిపెద్ద రైలు–రోడ్డు వంతెనను నిర్మించనున్నారు. ఈ వంతెనపై ట్రక్కులు, రైళ్లు, కార్లు నడిచే విధంగా నిర్మాణం సాగనుంది. గంగా నదిపై రైలు–రోడ్డు వంతెనతో సహా మల్టీట్రాకింగ్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ వంతెన ఉత్తరప్రదేశ్‌లోని రెండు జిల్లాలను కలుపుతుంది. ఈ నిర్మాణం వలన లాజిస్టిక్స్ ఖర్చులు కూడా తగ్గుతాయి. ఈ వంతెన ద్వారా ప్రయాణం సాగిస్తే వాహనాలు, ట్రక్కులు, రైళ్లలో ఉపయోగించే డీజిల్ కూడా ఆదా అవుతుందని అంచనా.దేశంలోనే అతిపెద్ద రైలు–రోడ్డు వంతెనను దేశంలోని ఆధ్యాత్మిక నగరమైన బనారస్‌లో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు డీపీఆర్ రెండేళ్లలో సిద్ధమవుతుంది. ఈ రైలు–రోడ్డు వంతెన బనారస్‌లోని గంగా నది రెండు తీరాలను కలుపుతుంది. ఈ రైలు–రోడ్డు వంతెన 4 రైల్వే ట్రాక్‌లను కలిగి ఉంటుంది. ఈ వంతెనపై 6–లేన్ల హైవే నిర్మించనున్నారు. ఈ వంతెన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అనే రెండు జిల్లాలను కలుపుతుందని కేబినెట్ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే గంగా నదిపై ఉన్న మాల్వియా వంతెన పక్కనే ఈ కొత్త వంతెనను నిర్మాణం చేపట్టనున్నారు. మాల్వియా బ్రిడ్జి దేశంలోనే అత్యంత పురాతనమైన వంతెన. ఇది 137 సంవత్సరాల నాటిది. పాత మాల్వియా వంతెన దగ్గరగా కొత్త వంతెన రానుంది. దేశంలోని ఈ అతిపెద్ద బహుళ–ట్రాకింగ్ వంతెనకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సమాచారం గురించి తెలుసుకుందాం..రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి ప్రాజెక్టుకు బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని కేబినెట్ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాచారం అందించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,642 కోట్లు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రద్దీ తగ్గుతుంది. ఈ వంతెన నిర్మాణం రెండు అంతస్తులతో ఉంటుంది. మొదటి అంతస్తులో నాలుగు రైల్వే ట్రాక్‌లు ఉంటాయి. వందే భారత్ రైలు నుంచి లాజిస్టిక్స్ రైలు కూడా ఈ వంతెనపై ప్రయాణించే విధంగా నిర్మాణం జరుగుతుంది. మరోవైపు రెండో అంతస్తులో 6 లైన్ల రహదారిని నిర్మించనున్నారు. రోడ్డు–కమ్–ట్రైన్ వంతెనపై అదనంగా 24 మిలియన్ టన్నుల కార్గో తరలించే విధంగా నిర్మాణం సాగుతుందని మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు.ఈ ప్రాజెక్టు వల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేంద్ర మంత్రి సమాచారం ఇచ్చారు. ఈ వంతెన నిర్మాణంలో దాదాపు 10 లక్షల పనిదినాలు ఉండనున్నాయని.. దీని ద్వారా ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. అంతేకాదు ఉత్తరప్రదేశ్‌లోని 2 జిల్లాలను కవర్ చేసే ఈ ప్రాజెక్ట్ భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను దాదాపు 30 కిలోమీటర్ల మేర పెంచుతుంది. ఈ వంతెన కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రవాణా ఖర్చుని కూడా తగ్గిస్తుంది. సమాచారం ప్రకారం ఈ వంతెన %జూ%2 ఉద్గారాలను (149 కోట్ల కిలోగ్రాములు) తగ్గించడంలో సహాయపడుతుంది. అంటే ఇది 6 కోట్ల చెట్లను నాటడానికి సమానం.

గంగా నదిపై నిర్మించే ఈ వంతెనతో రహదారిలో ప్రయాణం మరింత సులభతరం కానుంది. దీని వల్ల డీజిల్ కూడా చాలా వరకు ఆదా అవుతుంది. ఈ వంతెన ద్వారా ఏటా 8 కోట్ల డీజిల్ ఆదా అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అంటే రూ.638 కోట్లు ఆదా చేసేందుకు ఈ వంతెన ప్రజలకు ఉపయోగపడుతుంది. ఇదే రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నిర్మాణంలో పెద్ద విషయంగా పరిగణిస్తున్నారు. అయితే కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రకారం.. జీవనది అయిన గంగా నదిపై రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి రూపకల్పన, నిర్మాణం చాలా కష్టం. అటువంటి పరిస్థితిలో ఈ వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేయడానికి 2 సంవత్సరాలు పట్టవచ్చని వెల్లడించారు.

## బాబా సిద్ధిఖీ హత్య కేసులో బిగ్ ట్విస్ట్.. యూట్యూబ్ వీడియోలు చూసి గన్ కాల్చడం నేర్చుకున్న నిందితులు

ముంబై: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బాబా సిద్ధిఖీ హత్య కేసులో అరెస్ట్ అయిన




నిందితులు విచారణలో షాకింగ్ విషయాలు వెల్లడించారు. యూట్యూబ్ చూసి తాము తుపాకీ కాల్చడం నేర్చుకున్నట్లు పోలీసుల ఎదుట తెలిపారు..ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ గత శనివారం రాత్రి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర ఎన్నికలకు ముందు సిద్ధిఖీ హత్య రాజకీయంగా సంచలనం సృష్టించింది. సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తామే కాల్చి చంపినట్లు ప్రకటించారు. తమకు వ్యక్తిగతంగా ఎవరితోనూ శత్రుత్వం లేదని, అయితే ఎవరైతే గ్యాంగ్‌స్టర్ దావుద్ ఇబ్రహీంతో సంబంధాలు పెట్టుకుంటారో, ఎవరైతే సల్మాన్ ఖాన్‌కు సహాయం చేస్తారో వారి ఖాతాలను సరిచేస్తామంటూ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు శుభం రామేశ్వర్ లంకర్ ఫేస్‌బుక్ పోస్టులో హెచ్చరించాడు.ఇక ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులను ముంబై పోలీసులు గుర్తించగా.. వారిలో ఇద్దరిని అరెస్ట్ చేశారు. విచారణ సమయంలో నిందితులు పలు షాకింగ్ విషయాలు వెల్లడించారు. వారు యూట్యూబ్ చూసి గన్ కాల్చడం నేర్చుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు.

ముంబైలోని కుర్లా ఏరియాలో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటూ యూటూబ్ వీడియోలు చూసి, తుపాకీ కాల్చడం నేర్చుకున్నట్లు తెలిపారు. తుపాకీ కాల్చడం నేర్చుకోవడానికి ఓపెన్ ప్లేస్ లేనందున ఇద్దె గదిలోనే నాలుగు వారాల పాటు వీడియోలు చేసి నేర్చుకున్నామని వెల్లడించారు. అలాగే గన్ ఏవిధంగా లోడ్ చేయాలి, ఏ విధంగా అన్‌లోడ్ చేయాలి వంటి వివరాలు కూడా యూట్యూబ్ ద్వారానే నేర్చుకున్నట్లు తెలిపారు.ఈ కేసులో నిందితులుగా ఉన్న గుర్మైల్ సింగ్, ధర్మరాజ్ కశ్మప్‌లను పోలీసులు అరెస్ట్ చేయగా.. మెయిన్ షూటర్ శివకుమార్ గౌతమ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. నాలుగో నిందితుడు హరీష్ కుమార్ బలక్రమ్ నిసాద్‌ను సోమవారం ఉత్తరప్రదేశ్‌లో అరెస్టు చేసి ముంబైకి తీసుకువచ్చారు.

గౌతమ్ తన స్వస్థలమైన బహ్రైచ్‌లో ఉత్సవ కాల్పుల్లో పాల్గొన్నప్పటి నుంచి ఆయుధాలను వాడటంలో అతనికి ప్రత్యేక శిక్షణ అవసరం లేకుండా పోయింది. దీంతో అతన్ని మెయిన్ షూటర్‌గా నియమించినట్లు తెలిసింది. గౌతమ్ సింగ్, కశ్యప్‌లు అద్దెగదిలోనే డ్రై ప్రాక్టీస్ చేసేవారు. అంటే బుల్లెట్లు లేకుండా కాల్చడం నేర్చుకున్నారు. ఇక దర్యాప్తులో నిందితులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను విస్తృతంగా ఉపయోగించినట్లు వెల్లడైంది. నిఘాను నివారించడానికి వంటి సోషల్ మీడియా యాప్‌ల ద్వారా ఒకరితో ఒకరు సంభాషించుకున్నట్లు ఓ అధికారి తెలిపారు.లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యుడు శుభమ్ లోంకర్ నిందితులందరినీ యాప్‌ల ద్వారా కమ్యూనికేట్ చేయాలని ఫేస్‌బుక్ పోస్ట్‌లో కోరారు.

అలాగే హత్యకు 25 రోజుల ముందు వరుకు సిద్ధిఖీ నివాసం, కార్యాలయంపై నిఘా వేసినట్లు తెలిసింది. అరెస్టయిన నిందితుల్లో ప్రవీణ్ లోంకర్ సోదరుడు శుభమ్ లోంకర్ సోషల్ మీడియా యాప్స్ వినియోగంలో దిట్ట. జనవరిలో పోలీసులు ఆయుధాల చట్టం కేసులో శుభమ్ లోంకర్‌ను అరెస్టు చేశారు. అయితే అతను బెయిల్ మీద బయటకు వచ్చాడు. ఇక పరారీలో ఉన్న శివకుమార్ గౌతమ్, సూత్రధారి మహ్మద్ జీషన్ అక్తర్‌లను అరెస్టు చేయడానికి సర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు.

# వ్యర్థలను తొలగించాలని మాజీ ఎమ్మెల్యేకు వినతి



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకు డు కూన శ్రీశైలం గౌడ్ను కలిసిన స్థానికులు వినతి పత్రం అందజేశారు. శ్రీరాంనగర్ కాలని, పోచమ్మగుడి వెనుక హెచ్.యం.టి. మైదానంలో కెమికల్ కంపెనీల నుండి వచ్చే వేస్టేజ్ ను కాలబెడుతున్నారని. దీని కారణంగా దట్టమైన పొగలు వెలువడి గాలిలో కలిసి వ్యాపించడం వలన గాలి కలుషితం అవుతుందన్నారు. ఈ గాలిని పీల్చడం వలన విపరీతమైన జలుబు, దగ్గుతో తాము ఇబ్బంది పడుతు న్నామన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని. అంతే కాకుండా ఈ వ్యాధి దీర్ఘకాలిక (శ్వాసకోశ) వ్యాధిగా మారి. హాస్పిటల్ ఖర్చుల వలన తమ ఆర్థిక స్థితిని ప్రభావితం చేస్తుందన్నారు. తమ సమస్యను అర్థం చేసుకుని పరిష్కరించాలని బస్తీ వాసుల కోరారు. ఫ్యాక్టరీల నుండి తెచ్చే వ్యర్థాలను తగలబెటుతున్న పోచమ్మగుడి ప్రక్కనుండి ఉన్న మార్గాన్ని మూసివే యాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి పై స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి , సమస్య ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవ యుగ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ జహంగీర్ హుసైన్ , ప్రెసిడెంట్ బల్ రామ్ , రాజు , సలీం తదితరులు పాల్గొన్నారు.

## సాబూరి కెమికల్ కంపెనీలో ఇద్దరు కవలలు మృతి

### - మరొకరికి అస్వస్థత



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని మూత పడి ఉన్న కెమికల్ కంపెనీ రెనోవేషన్ చేస్తున్న కోసం సాబూరి ఫార్మా కంపెనీ లో ఇద్దరు (కవలలు) మృతి కెమికల్ సంపులు శుభ్రం చేసేందుకు వచ్చిన ఇద్దరు అన్నదమ్ములు (కవలలు) రాము(32) , లక్ష్మణ్ (32) అదే తరుణంలో ట్యాంక్ శుభ్రం చేసే సమయలో ప్రమాదవాషత్తు కాలు జారీ కెమికల్ సంపులో పడిపోయిన తమ్ముడు లక్ష్మణ్ తమ్ముడిని కాపాడే ప్రయత్నంలో అన్న లక్ష్మణ్ కూడా సంపులో పడి దుర్మరణం చెందాగా ఒకే కుటుంబలో ఇద్దరు మరణించగా తీవ్ర దుఃఖ లో కుటుంబ సభ్యులు. గత కొద్ది నెలలుగా మూసి ఉన్న సాబోరి ఫార్మా కర్మాగారం గా ఉన్న కెమికల్ కంపెనీ లో మరో వ్యక్తి సురేందర్ రెడ్డి కి తీవ్ర అస్వస్థత పాలయ్యారు చికిత్స నిమిత్తం దగ్గరలోని రామ్ రాజ్ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు జీడిమెట్ల పోలీసులు.

## ముధోల్ అభివృద్ధి కోసం పెద్దపీట

### -కళ్యాణి లక్ష్మి, షాదీ ముబారక్ 100 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** ముధోల్ అభివృద్ధికి పెద్ద పీట వేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ముధోల్ ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో గురువారం కళ్యాణి లక్ష్మి, షాదీ ముబారక్ పధకంకు సంబంధించిన 100 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తాను గెలిచినప్పటి నుంచి 10 నెలల్లో ముధోల్ నియోజకవర్గంలో 2500 కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఆడబిడ్డ పెళ్లి చేసిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం సకాలంలో అందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నానని అన్నారు. ముధోల్ లో పాలిటెక్నిక్ డిప్లోమా కళాశాల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. 30 కోట్లతో ముధోల్ నుండి పంచగుడి వరకు డబుల్ రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు కావటంతో పనులను ప్రారంభించిటం కూడా జరిగిందన్నారు. ముధోల్ అభివృద్ధికి తాను నిరంతరంగా కృషి చేస్తానన్నారు. ప్రజాసేవకు తన జీవితం అంకితం అన్నారు. ఈకార్యక్ర మంలో తహశీల్దార్ శ్రీకాంత్,ఆర్ఐ నారాయణ పటేల్, బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు నర్సాగౌడ్, సాంప్లీరమెష్, మోహన్ రేడ్డి,తాటివార్ రమెష్, సప్పటోల్ల పోతన్న,కదం సంతోష్, శ్రీనివాస్ , జీవన్, దత్తాద్రి, లక్ష్మీనారాయణ, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంరం భీం స్ఫూర్తితో ఆదివాసీ అస్తిత్వ రక్షణకై మారో పోరాటానికి సిద్ధం కండి







### - ఆదివాసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలో గోండ్వనా రాయి సెంటర్ సార్మెడి పేందోర్ జైరాం ఆధ్వర్యంలో మండలంలోని మన్కపూర్ రాయి సెంటర్ నుంచి కాలినడకన గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని కుంరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజాలు నిర్వహించి పూలమాలలతో నివాళులర్పించి ఘనంగా 84వ కుంరం భీం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లో అవలంబిస్తున్న ప్రవేటికరణ , సరళిక రణ విధానాలు ఆదివాసుల అస్తిత్వాన్ని దెబ్బతిస్తుయని ఆయన అన్నారు.కుంరం భీం స్ఫూర్తితో ఆదివాసీ సమా జం మెల్కోని ఆదివాసి అస్తిత్వాన్ని కాపాడుకోనుటకై మారో పోరాటానికి సంసిద్ధం కావాలని ఆయన పిలుపుని చ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో అక్రమంగా చోరబడి, భూ ఆక్రమణలకు పాల్పడుతున్న గిరిజనేతరుల వలసలను అరికట్టాలని , కుంరం భీం పోరాట ఫలితంగా కల్పించ బడిన రాజ్యాంగ పరమైన హక్కులను, చట్టాలను అమలు చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆయిన వాపోయారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేందోర్ జలపతి,ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కోవ భగవాన్, సార్ మేడి పేందోర్ జైరాం, ఆదివాసి సేన మండల అధ్యక్షులు సేడ్మకి భీంరావ్, ఆదివాసి నాయకులు ఉయిక లక్ష్మణ్, మేస్రం నాగ్ నాథ్, మాజీ జడ్పీటిసి బ్రహ్మానందం, కోవ జాలీం, తోడషం భూమ పటేల్, ఆత్రం భీం రావ్, పేందోర్ జగన్, పేందోర్ విశ్వనాథ్, పేందోర్ నాందేవ్, మర్సకోల నగేష్, సలాం జాకు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### - కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టండి

### మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన సాయి నగర్ కాలనీ వాసులు

**కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**కరీంనగర్ పట్టణంలోని సాయినగర్ లో సర్వే నెంబర్ 1479 లో గల ప్రభుత్వ భూమిని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సాయి నగర్ కాలనీవాసులు గురువారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్ పట్టణం, 45వ డివిజన్, సాయినగర్ లోని సర్వే నెంబర్ అయిన 1479 లో గల ప్రభుత్వ భూమికి కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, అక్రమంగా కబ్జా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ స్థలంలో ఇంటి అనుమతులు నిర్మాణం కోసం కరీంనగర్ మున్సిపల్ లో దరఖాస్తు చేసుకొని, తప్పుడు పద్ధతిలో ఇంటి నిర్మాణానికి అనుమతులు పొందడానికి భూ కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దృష్టి తెలియజేశారు.. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారికి ఎలాంటి ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వకుండా , సాయి నగర్ లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకొని , కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వారు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో సాయినగర్ కాలనీ వాసులు బొడ్డు అశోక్ కుమార్, మాట్ల బెనర్జీ, కట్ల అభిషేక్, బొడ్డు రవీందర్, కుమ్మరి నవసచిన్ , నేరళ్ళ రాజశేఖర్, కుమ్మరి దినేష్, అరవింద్, దినేష్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# 12వ వార్డు లో పరిశుద్ధ లోపం, కోతుల బెడద, గ్రామ సింహాల దాడులు







### -పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** మెట్ పల్లి పట్టణంలోని 12వ వార్డులో సమస్యలు అనేకమున్నయని వార్డు మహిళలు ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు వివరాల్లోకి వెళ్తే డ్రైనేజీ వ్యవస్థ 12వ వార్డులో ఏ పుగా పెరిగిన పిచ్చి మొక్కలతో దోమలు ఇతర కీటకాలు ఇండ్లలోకి వస్తున్నాయని వీటివల్ల వార్డులో చాలా ప్రజలు వైరల్ ఫీవర్ బారిన పడ్డారని తెలిపారు ముఖ్యంగా కోతులు ఒకేసారి వందల సంఖ్యలో ఇళ్లలోకి చొరబడి అందిన వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని చిన్న పిల్లలను ముసలి వాళ్ళను గాయపరుస్తున్నాయని డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపై నిస్తున్న మురికి నీరు స్కూలుకు వెళ్లే పిల్లలు ముసలివారు రోడ్డు దాటే క్రమంలో జారి పడుతున్నారని వార్డులో అధిక సంఖ్యలో కుక్కలు సంచరిస్తున్నాయని ఇండ్లలోకి ఉడుములు వస్తున్నాయని భయాందోళనకు గురిచేస్తున్నాయని ఎన్నిసార్లు అధికారులకు కంప్లైంట్ చేసిన పట్టించుకోవడంలేదని పదుల సంఖ్యలో క్షతగాత్రులు కోతుల దాడి కుక్కల వల్ల మురికి నీరు నిలిచిన చోట జారిపడ్డ వారు ఉన్నారన్నారు ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి 12వ వార్డు లో గల సమస్యలను పరిష్కరించాలని వార్డు మహిళలు కోరుతున్నారు.

# ఎస్టి వర్గీకరణ తక్షణమే చేపట్టాలి

## - తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు

**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**నల్లగొండ జిల్లా హాలియా మండలం స్థానిక పంగవాని కుంట గ్రామంలో సమావేశ అనంతరము తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టి బిసి మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తు న్నందుకు మరియు ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ను నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవా దాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పినది అలాగే తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు అసెంబ్లీలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు చేస్తామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అయిన తర్వాతనే ఉద్యోగాలలో పర్సంటేజ్ నిర్ణయిస్తామని, వేసిన ఉద్యోగ నోటిఫికేషన్ లను కూడా ఎస్సీ ఎస్టీ వర్గీకరణను బట్టి అమలు చేస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమగ్ర కుటుంబ సర్వే జరిగిన తర్వాతనే సర్పంచి ఎంపిటిసి జడ్పిటిసి పదవులను రిజర్వేషన్ ప్రకారంగా అమలు చేయాలని తక్షణమే ఎస్టీ వర్గీకరణకు ఎస్సీ వర్గీకరణ మాదిరిగానే ఎస్టీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ నియమించాలని కమిషన్ నియమించలేని పక్షంలో తదుపరి కార్యాచరణను ప్రకటిస్తాము తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ



మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు వెలుగు శంకర్ వెలుగు నాగరాజు కందుల బుచ్చి రాములు మానుపాటి సతీష్ బైరు నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## - బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు



**కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు లతో కలసి డిఆర్ఓకు వినతి పత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని 2021-22 సంవత్సరం నుండి జిల్లా బీసీ సంక్షేమ శాఖలో 114 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకు పోయా యని తెలిపారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.కళాశాలల యామాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. దీనితో చివరి సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని అన్నారు.గత మూడు సంత్సరముల నుండి స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం మాత్రం నిధులు విడుదల అని ప్రకటన ఇస్తుందే తప్ప అవి కళాశాలలకు మాత్రం రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతాయి తప్ప చేతలు మాత్రం గడప దాటటం లేదని ఎద్దేవా చేశారు. వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులను అలాగే యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోయిని ప్రశాంత్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఇంటర్ డిగ్రీ పీజీ విద్యార్థుల ఆర్టిఎఫ్ ఎంటిఎఫ్ ఫీజులు వెంటనే విడుదల చేయాలి

**గద్వాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** జోగులాంబ గద్వాల జిల్లాలో నీ ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో చదివే ఇంటర్ డిగ్రీ పిజి చదువుతున్న ఎస్సీ బీసీ మైనారిటీ నిరుపేద విద్యార్థుల ఆర్టిఎఫ్ ఎంటిఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కృష్ణవేణి చౌక్ లో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మానవహారం ధర్నా ర్యాలీ నిర్వహించారు.ప్రైవేటు ఇంటర్ డిగ్రీ పీజీ విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి ఫీజులు మంజూరు కాకపోవడంతో ఆర్థిక సమస్యల వల్ల కళాశాలలు నడపలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాంతోపాటు అధ్యభవనాల కిరాయిలు చెల్లించలేక అధ్యాపకుల జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నెల నెల కరెంటు నల్ల బిల్లులు కట్టలేకపోవడం బ్యాంకు లోన్లు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అకౌంట్స్ ఎన్ పి ఏ బ్యాంకు లింకులు బ్లాక్ లిస్టు లో ఉన్నాయని తెలిపారు. అలాగే మున్సిపల్ ట్యాక్సీలు గ్రామపంచాయతీ టాక్సీలు చెల్లించలేకపోవడం విచారకరమని అన్నారు.



# పోలీస్ కస్టడీలో తహసిల్దార్ విచారణ



## - అక్రమార్కుల్లో ఆందోళన

**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహసిల్దార్ గా పని చేసి రైతుబంధు కుంభకోణంలో అరెస్ట్ అయిన జయశ్రీ ని పోలీసులు విచారణ చేస్తున్నారు. కోదాడ జూనియర్ సివిల్ కోర్టు అనుమతి మేరకు మూడు రోజుల పాటు తహసిల్దార్ వజ్రాల జయశ్రీని, ఆపరేటర్ జగదీష్ ను విచారణ చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహసిల్దార్ గా పని చేసి రైతుబంధు కుంభకోణంలో అరెస్ట్ అయిన జయశ్రీ ని పోలీసులు విచారణ చేస్తున్నారు. కోదాడ జూనియర్ సివిల్ కోర్టు అనుమతి మేరకు మూడు రోజుల పాటు తహసిల్దార్ వజ్రాల జయశ్రీని, ఆపరేటర్ జగదీష్ ను విచారణ చేస్తున్నారు. మంగళవారం మొదటి రోజు, బుధవారం రెండవ రోజు పోలీసులు విచారణ చేశారు. విచారణ సందర్భంగా పలు కీలక అంశాలను పోలీసులకు ఆమె తెలియజేసినట్లు తెలిసింది. మొదటి రోజు అనారోగ్యంగా ఉందని తన వద్ద ఎలాంటి సమా చారం లేదని తెలిపినట్లు తెలిసింది. కానీ బుధవారం రెండో రోజు తాసిల్దార్ జయశ్రీ అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల వివరాలను కూడా పోలీసులకు తెలియ జేసినట్లు తెలిసింది. గరిడేపల్లి, మఠంపల్లి, హుజూర్ నగర్ మండలాల్లో పనిచేసిన సమయంలో కూడా అనేక అభియోగాలు ఉన్నవి. హుజూర్ నగర్ మండలంలోని లింగగిరి, శ్రీనివాసపురం గ్రామాలలో ప్రభుత్వ భూములు అక్రమార్కులకు కట్టబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ప్రైవేటు వ్యక్తులకు కూడా భూములు కట్టబెట్టినట్లు సమాచారం. అంతేకాకుండా కొంతమంది వ్యవసాయ భూములను కూడా కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేసిన దాఖలు కూడా ఉన్నట్లు సమాచారం. మూడు రోజులపాటు పోలీస్ కస్టడీలో విచారణ ఎదుర్కొంటున్న తహసిల్దార్ జయశ్రీ పలు కీలక అంశాలను బయట పెట్టినట్లు సమాచారం. తహసిల్దార్ విచారిస్తున్న సమయంలో నిజాలు బయటికి వస్తాయని అక్రమార్కులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. గురువారంతో ఆమె పోలీస్ కస్టడీ తహసిల్దార్ జయశ్రీ చెప్పిన వివరాల ప్రకారం ఉన్నతాధికారులు విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఆమె చెప్పిన ఆధారంగా మరికొంతమంది అక్రమార్కులని కూడా పోలీసులు అరెస్టు చేస్తారని ఆందోళన చెందుతున్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 ి:**సిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించా లని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ జిల్లాలో సుమారు ఐదున్నర లక్షల ఎకరాల పత్తి పంటను సాగు చేశార న్నారు. ఇప్పటి వరకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చాలా గ్రామాలలో మద్య దళారీలపై ఆధారపడి తక్కువ ధరకు అమ్ముకుం టున్నారని చెప్పారు. పత్తి వేసిన ప్రారంభంలో అనావృష్టి, పత్తి పంట చేతికోచ్చే సమయంలో వర్షాలు ఎక్కువ పడడంతో రైతులకు ఎక్కువ నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి విత్తనాలకు, ఎరువులకు, పెస్టీసైడ్ ధరలు పెరగడంతో పత్తి సాగుకు ఈ సంవత్స రము ఎక్కువ ఖర్చయిందని, ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కువ మంది పత్తి సాగు చేసే రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# తనూరు లో కళ్యాణి లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** తానూర్ మండల కేంద్రంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో కళ్యాణ్ లక్ష్మీ, షాదిము భారక్ పథకాల కింద లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం తానూర్ మండలంలోని రైతు వేదిక భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా 149 మంది లబ్దిదారులకు మొత్తం రూ.1.49 కోట్ల విలువైన చెక్కులు అందజేశారు. ఈ పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థికంగా సాయం అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్ర మంలో స్థానిక తహశీల్దార్, బీజేపీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో గ్రామ పంచాయతీ ఈవో వీరంగం

## - ప్రభుత్వ ఉద్యోగి అధికారి దుర్వినియోగం ఈవో గోవింద్ రాజు




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**బాసర గ్రామపంచాయతీ ఈవో గోవింద్ రాజు మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు గురువారం ఉదయం వాకింగ్ విజయ రామారావును కారుతో ఢీ కొట్టి గాయాల పాలు చేశాడు. గ్రామపంచాయతీ ఎదురుగా కార్ పార్క్ చేసి పంచాయతీ కార్యాలయంలోని తమ టేబుల్ పై పడుకున్నాడు గాయా లైనప్పటికీ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ ఈవో ను విచారించగా కనీసం మాట్లాడడానికి రావడం లేదని స్థానికులు పోలీసులు తెలిపారు

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమా న్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ముధోల్ మండల కేంద్రంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమ న్నారు. ఈవ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, మండల నాయకులు, పాడి రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి



**భూపాలపల్లి ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్17 :** భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం పరిధిలోని బెగ్లూరు, సూరారం, గ్రామాల మధ్య గురువారం ఉదయం ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి ఘటన చోటుచేసుకుంది. మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామానికి చెందిన దోమల రమేష్ అనే వ్యక్తి, అతని స్నేహితుడితో కలిసి పని నిమిత్తం మహదేవపూర్ కు వెళ్లి గ్రామానికి తిరిగి వస్తుండ గా, ఇసుక లోడుతో హైదరాబాద్ కు వెళ్తున్న లారీ బైక్ ను ఢీకొట్టడంతో దోమల రమేష్ అనే వ్యక్తి లారీ టైర్ కిందనే ఉండిపో వడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మరో వ్యక్తి సంఘటన స్థలానికి దూరంగా పడిపోవడంతో అతనికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ లు, యాదవ సంఘం నాయకులు



**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :** నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడ్ మండలం చేపూర్ గ్రామ వాస్తవ్యులు ధర్వేషిపురం గ్రామంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో కట్టెబోయిన వెంకటమ్మ -కిర్తి శేష్యులు కట్టెబోయిన కాశయ్య యాదవ్ గారి కుమారుడు శివ యాదవ్ -భవాని ను ఆశీర్వాదించిన మాజీ సర్పంచ్ కట్టెబోయిన విజయ్ మరియు మోసంగి గ్రామ మాజీ సర్పంచ్ యనమల కృష్ణ ప్రసాద్ మరియు వెల్మగూడెం మాజీ సర్పంచ్ రావుల సైదులు యాదవ్ వీరితో పాటు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డి బి ర్ యువసేన నల్గొండ జిల్లా అధ్యక్షులు కుంటిగొర్ల లింగయ్య యాదవ్, నాగార్జున సాగర్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ జానపాటి శంకర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి వెంకన్న యాదవ్,యానక వేణు,బీజేపీ నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అడవితల్లి ముద్దుబిడ్డ కొమురం భీం వర్ధంతి

## - నివాళులు అర్పించిన

## కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల హక్కులకోసం పోరాడిన కొమురం భీం గారి పోరాట పటిమ ఎన్నటికీ మరువలేనిదని, వారి ఆశయ సాధనకోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ వర్ధంతిని పురస్క రించుకుని. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కొమురం భీం చౌక్ లోని అయన విగ్రహానికి కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భీం విగ్రహానికి పూలమామాలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తుచే సుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... స్వపరిపాలన కోసం,ఆదివాసీ హక్కులకోసం ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప వీరుడు కొమురం భీం అని గుర్తుచేశారు.తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజ వంశానికి వ్యతిరేకంగా పోరాడి గిరిజనుల హక్కుల సాధనకోసం కృషిచేసిన భీం పోరాట స్ఫూర్తి నేటికీ ఆదర్శమని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన అభ్యున్నతి ప్రత్యేక కృషిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, ఆదివాసీ జిల్లా ఉపాధ్యక్షులు మారసుకోలా అశోక్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, మావల ఎస్టీ సెల్ అధ్యక్షులు మర్సకోళ్ల గౌతమ్, బీసీ సెల్ అధ్యక్షులు గోసుకూరి రాజేందర్, వెంకటేష్, రంజిత్ రెడ్డి, లస్మన్న, బబ్లు తదితరులు పాల్గొన్నారు

# 4 కోట్ల ఎస్డీఎఫ్ నిధుల విడుదల

## - సీయం రేవంత్ రెడ్డికి ,మంత్రి సీతక్కకు

## ధన్యవాదాలు తెలిపిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17** :ఆదిలాబాద్ ఇంఛార్జి మంత్రి సీతక్క చొరవతో నియోజక వర్గానికి నిధుల వరద పాతోందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. నిన్ననే సీఆర్ ఆర్ గ్రాంట్ కింద 10 కోట్లు విడుదల కాగా తాజాగా ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద వివిధ 115 పనులకు సంబంధించి 4 కోట్ల రూపాయలు విడుదలైనట్టు తెలిపారు. నియోజక వర్గ ప్రజల కోసం తన విజ్ఞప్తి మేరకు నిధుల విడుదల కు సహకరిస్తున్నజిల్లా ఇంఛార్జి మంత్రి దనసరి సీతక్క కు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కంది శ్రీనివాస రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వెనుక బడిన ఆదిలాబాద్ నియోజక వర్గం అభివృద్ధికి మున్ముం దు మరిన్ని నిధులు వచ్చే అవకాశముందని ఆయన తెలిపారు.

# జోడేఘాట్ లో ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి









## - పోరాట యోధుడికి ఘనంగా నివాళుర్పించిన సీతక్క

## - సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క

## - 12 గ్రామాలు 350 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు

## -త్వరలో ఇందుకు కలెక్టర్ సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలి- మంత్రి సీతక్క

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**పంచాయితి, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క దనసరి అనసూయ మాట్లాడుతూ.... మన పోరాట యోధుడు, హక్కుల నేత , మనకు ఆత్మ గౌరవాన్ని ఆదివాసి జాతులకు అస్తిత్వాన్ని కలిగించినటువంటి మహా త్యాగం చేసినటువంటి కొమురంభీం యొక్క 84 వ వర్ధంతి సందర్భంగా ఇక్కడికి వచ్చినటువంటి అందరికి రాంరాం తెలుపుతూ కొమురంభీం లేకపోతే మనమందరం ఇక్కడికి వచ్చేవారమే కాదని , వారి యొక్క పోరాటం , త్యాగ ఫలితంగా ఎక్కడో ఉన్న హేమన్ డార్ఫ్ ఈ ప్రాంతానికి వచ్చి , ఈ ప్రాంత ప్రజల కష్టాలను, ఇబ్బందులను ఒక నివేదిక రూపంలో రిసెర్చ్ చేసి ఆనాటి ప్రభుత్వానికి అందిస్తే నెహ్రూ, ప్రభుత్వం లో అంబేద్కర్ ద్వారా రాజ్యాంగాన్ని రచింప జేసి , 5వ షెడ్యూల్ కాని, 1 - 70 కాని, ఐటిడిఎలు కాని , పేసా కాని ఇలా అనేక రకాల జీఓ లు, చట్టాలకు రూపకల్పన జరగడానికి , పోడు భూముల చట్టం రావడానికి కోమురం భీమ్ పోరాటమే నాటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని సీతక్క ఆన్నారు.ఈ పోరాటలన్ని జల్ జంగిల్ జమీన్, నీళ్లు, నిధులు, నియా మకాలు, మన హక్కుల కోసమేనని ఈ సందర్భంగా తెలిపారు.ఇంతకు ముందు ఐటిడిఎ లు ఎంతో కళకళ లాడుతుండేవని, ఇప్పుడు నిధులు లేక నిర్వీర్యమవు తున్నాయని అన్నారు.ఇక్కడి సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందనీ వారు సానుకూలంగా స్పందించి త్వరలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.12 గ్రామాలు 350 కుటుంబాలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని త్వరగా సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రె ను ఆదేశించారు.జోడేఘాట్, కొమురంభీం ప్రాజెక్టు టూరిజం ప్లేస్ గా చారిత్రాత్మక ప్రాంతంగా తీర్చిదిద్దుతామ ని అన్నారు.జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ కొమురం భీమ్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా గోండు భాష లో మాట్లాడి ఐటీడీఎ ఆధ్వర్యం లో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీ , ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, తదితరులు మాట్లాడుతూ కొమురం భీమ్ పోరాటాలను,త్యాగాలను గుర్తు చేసుకొని వారి అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని, అలాగే విద్య, వైద్యం, రహదారులు, సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని, సిఎం దృష్టికి తీసుకువెళతమని అన్నారు. కొమురం భీం పై రాసిన పాటను సీతక్క ఆవిష్కరించారు..

# రైతాంగానికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు



## - మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**గుజరాత్ లో అధిక ధరకు పత్తిని కొనుగోలు చేస్తూ... తెలంగాణ రైతాంగానికి మాత్రం కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దేశంలోనే అత్యంత నాణ్యమైన పత్తిని పండించే ఆదిలాబాద్ జిల్లలో తక్కువ ధరకు కొనుగోలు చేయడం దేనికి నిదర్శనమని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని. భారత ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ కే కాకుండా తెలంగాణకు కూడా ప్రధాని అన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు.. స్థానిక బిజెపి ఎంపీ ఎమ్మెల్యే రైతాంగనికి జరుగుతున్న మోసంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదించ డంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ రైతాంగ సమస్యలపై రైతులతో రైతు నాయకులతో చర్చించకుండా కేవలం మంత్రులతో ఫోన్లో మాట్లాడుతూ కాలయాపన చేయడం కాకుండా బెంగళూరులోని కాటన్ రీసెర్చ్ కమ్యూనిటెడ్ మార్కెట్లో పూర్తి వివరాలను సేకరించే రైతులకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు..రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని, తెలంగాణపై కేంద్రం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించడం సరికాదన్నారు. గుజరాత్ పత్తికి, ఆదిలాబాద్ లో పండించే పత్తికి మధ్య తేడాను సిసిఐ అధికార యంత్రాంగం పరిశీలించాల్సిన అవసరముందని, నాణ్యమైన పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేయడం ఎంతమేరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం పారదర్శకంగా పని చేయడం లేదని, పంటలు చెతికంది వస్తున్నా.కొనుగోళ్ళ ప్రక్రియ ముందుకు సాగడం లేదన్నారు. ఏ అంశంలో చూసినా ఆదిలాబాద్ లో పండించే పత్తి గుజరాత్ కంటే నాణ్యమైనదేనని, జిల్లలో పండించే పత్తికి తక్కువ మద్దతు ధరను ప్రకటించారని, నిబంధనల విషయంలోనూ భారి తేడాలు ఉన్నాయని అన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఈ విషయమై స్పందించి రైతులకు న్యాయం చేయాల్సిన అవసరముందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి మద్దతు ధరను పెంచవలసిన అవసరముందని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ లో కొనుగోలు చేసిన పత్తికి బయట మార్కెట్ లోనూ అధిక ధర వస్తుందని పేర్కొన్నారు. సాంకేతికంగా అన్ని విధాల నాణ్యమైన పత్తికి తక్కువ ధర కల్పిస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదని, సోయా బీన్ పంట నిబంధనల విషయంలోనూ ఎమ్మెల్యే మంత్రు లకు ఫోన్లు చేసి చేతులు దులుపుకున్నారు తప్పితే చేసిందేమీ లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, రైతు సమన్వయ అధ్యక్షులు రోకండ్ల రమేష్,ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రలాద్, యూనిస్ అక్బాని,బట్టు కొమ్ర రాజు, పరమేశ్వర్, సేవ్వా జగదీష్,బట్టు సతీష్,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను సరెండర్ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను గురువారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలంగాణ కమిషనర్ అండ్ డైరెక్టర్ అఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సరెండర్ చేశారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపాలిటీ లో పరిపాలనకు సహకరించడం లేదని, తనకు అప్పగించిన పనుల్లో కూడా నిర్లక్ష్యం చేస్తున్నాడని సిడిఎంఎ కు రాసిన లేఖలో జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతే కాకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సహకరించకుండా పరిపాలనకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని సిడిఎంఎకు సరెండర్ చేశారు.

# కీడు వచ్చిందని జనమంతా ఒకరోజు ఊరు వదిలిపెట్టి జనం





**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 17 :**నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం ఊరిలో దాదాపు పది నెలల నుండి 76 మంది చనిపోవడంతో గ్రామంలో పెద్దలు ఆచార్యవంతులు అన్ని కులాల పెద్దమనుషులు కలిసి పరిస్థితులను వివరించారు. ఊరికి కీడు వచ్చిందని జనం అంతా ఒకరోజు ఊరి వదిలి పెట్టి వెళ్ళాలి అని తెలియజేశారు. కీడు వచ్చిందని జనమంతా ఒకరోజు ఊరు వదిలిపెట్టి వెళ్లారు. ఈ సంఘటన నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో గురువారం జరిగింది. ఈ మధ్యకాలంలో గ్రామంలోని ఒకరి తర్వాత ఒకరు చనిపోతున్నారని పూజారి దేశ గురువుని అడగగా ఆయన కీడు వచ్చిందని చెప్పడంతో మార్గం చెప్పమ న్నారు. ఆయన సలహా మేరకు గ్రామస్తులంతా గురువారం ఉదయం సూర్యుడు ఉదయించే ముందుకే తెల్లవారు జాము నాలుగు గంటలకే ఊరి వదిలి శివారులోని పొలాల బాట పట్టారు. అక్కడే ఉండుకొని తిని సాయంత్రం సూర్యాస్తమరకు ఇంటికి చేరుకున్నారు.